**తేది: 03.07.2018**

## పత్రికా ప్రకటన

### (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్ - 2018)

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ సెట్-2018 రెండవ దశ వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జులై 5 నుండి 6 వ తేదీ, 2018 వరకు నిర్వహించబడుతుంది.**

మొదటి దశలో సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని అభ్యర్థులు మాత్రమే తమకు దగ్గరలో ఉన్న కౌన్సిలింగ్ సెంటర్‌కు (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ సెంటర్ మరియు పీజీ సెంటర్-ఒంగోలు కౌన్సిలింగ్ సెంటర్) అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు రెండు సెట్లు జిరాక్స్‌తో హాజరుకావలెను. ముందుగా కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ ఫీజు క్రింద ఎస్.సి / ఎస్.టి అభ్యర్థులు రూ.550/- లను, ఇతరులు రూ.1100/- లను చెల్లించాలి. తరువాత ఒరిజినల్ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేయించుకుని రిసిప్ట్ ఆఫ్ సర్టిఫికేట్స్ ఫారమ్ మరియు స్క్రాచ్ కార్డు తీసుకుని వెళ్ళగలరు. ఆ స్క్రాచ్ కార్డుతో జులై 5 నుండి 7 వరకు అభ్యర్థులు ఇంటర్నెట్ సదుపాయంతో డైరక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి వెబ్ ఆప్షన్స్ ఎంచుకోవచ్చును.

మొదటి దశలో సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరై, స్క్రాచ్ కార్డ్ పొందిన అభ్యర్థులు / మొదటి దశ కౌన్సిలింగ్‌లో సీటు పొందని అభ్యర్థులు / మొదటి దశ కౌన్సిలింగ్‌లో సీటు పొంది, కోర్సు ఫీజు చెల్లించి ఆ కళాశాలలో చేరిన అభ్యర్థులు కూడా వెబ్ ఆప్షన్స్ ఎంచుకోవచ్చును. మొదటి దశలో సీటు పొంది ఆ కళాశాలలో చేరిన అభ్యర్థులు రెండవ దశలో మరొక కళాశాలలో సీటు వచ్చిన యెడల మొదటి దశలో వచ్చిన కళాశాల సీటు రద్దు చేయబడి మరొక కళాశాలలో సీటు పొందడం జరుగుతుంది. ఈ విధంగా ఎవరైనా మొదటి దశలో వచ్చిన సీటును రెండవ దశలో మార్చుకున్నట్లయితే స్లైడింగ్ ఫీజు క్రింద రూ.300/- లను చెల్లించవలసి ఉంటుంది.

**ఏఎన్‌యు పీజీ సెట్-2018 రెండవ దశ కౌన్సిలింగ్ షెడ్యూల్ వివరములు :**

**జులై 5, 2018 (గురువారం) :**

ఉదయం 9 గం॥ - 105-కెమికల్ సైన్స్‌స్, 104-స్టాటిస్టిక్స్, 106-జియాలజీ, 114-ఎడ్యుకేషన్,

మధ్యాహ్నం 2 గం॥ - 102-ఫిజికల్ సైన్స్‌స్, 108-సోషల్ సైన్సెస్ కోర్సులు

**జులై 6, 2018 (శుక్రవారం) :**

ఉదయం 9 గం॥ - 101- లైఫ్ సైన్స్‌స్, 109-ఇంగ్లీష్, 113-కామర్స్

మధ్యాహ్నం 2 గం॥ - 103-మ్యాథమెటికల్ సైన్స్‌స్, 112-తెలుగు కోర్సులు

సం/-

**డైరెక్టర్**

**డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్**